


మా అమ్మమ్మకి కోపం వచ్చినప్పుడల్లా "కాశీ వెళ్లిపోతా" అంటూ బెదిరిస్తుందీ మధ్య.

అంటే 'చావటానికి పోతా' అని.

మా తాతయ్య కాశీలోనే పోయాట్ట.

ఆమె కాశీయాత్ర మా అమ్మ, నాన్నలకు ఏమాత్రమూ ఇష్టంలేదు.

కాశీలో దేహాన్ని చాలిస్తే పుణ్యలోకాలు ప్రాప్తించే మాట నిజమే. కాని కూతురు, అల్లుడు వుండి గూడా దిక్కులేని చావు చావడం ఎందుకు? అని అమ్మ వాదిస్తుంది.

"పాపం చేసుకున్న వాళ్లు కాశీలో చచ్చినా నరకం తప్పదు" అంటారు నాన్న.

"మీ రంతా ఉండగా దిక్కులేని చావు ఏం ఖర్మ." అంటుంది అమ్మమ్మ.

అమ్మకు కోపం వస్తుంది. "అయితే నీ వెంట మేంగూడా కట్ట కట్టుకుని కాశీకి వచ్చి నువ్వెప్పుడు పోతావో ఎదురు చూడమంటావా?" అంటుంది.

అమ్మమ్మకు రెట్టింపు కోపం వస్తుంది గాని ఏం మాట్లాడదు. అయితే మాటి మాటికీ కాశీ పోతానని బెదిరిస్తుందే, ఆవిడకు కాశీ పోడానికి రైలు చార్జీలున్నాయా? పోనీ టిక్కెట్టు లేకుండా రైలెక్కి పోతుందే అనుకుందాం! అక్కడ పూట గడవడానికైనా ధనము కావలయును గదా? ఆవిడ వద్ద ధనం వుందా?

ఈ అనుమానానికి ఆస్కారమేలేదు. ఈ మధ్యనే కొండాపురంలో వున్న పాత ఇల్లు విక్రయించిన బాపతు వెయ్యి రూపాయిలు ఆవిడదగ్గరే వున్నాయి. ఊరికే వుంటే పిల్లలు పెడ్తుందా ఏం? అని మా వీధిలోనే వున్న అవధాని అనే పెద్దమనిషికి వడ్డీకిచ్చింది. ఎప్పుడడిగితే అప్పుడిస్తానని ప్రాంసరీ నోటు రాసిచ్చాడాయన.

ఆ వెయ్యి రూపాయిల బాక్‌గ్రౌండే అమ్మమ్మ చేత కాశీయాత్ర...కాశీయాత్ర... అనిపిస్తుందని అమ్మా, నాన్న అనుకోవడం నే ననేకసార్లు విన్నాను. అంతేకాదు ఆ అవధాని గాడు వడ్డీయిచ్చి అసలు ఎగ్గొడితే బాగుండును అని గూడా మా అమ్మ అంది. "నీ మాటలు అవధాని వింటే అదే జరుగుతుందని" నాన్న అన్నారు.

"నువ్వీమాట అన్నావని అవధానికి చెప్పి రానా అమ్మా!" అన్నానని అమ్మ నా నెత్తిన ఒక మొట్టికాయ మొట్టింది.

సరేలే పెద్దవాళ్ల వ్యవహారంలో నా జోక్యం ఎందుకని నోరు మూసుకున్నాను.

నిజానికి అమ్మమ్మ పోతే (కాశీకి) నాన్నకి నష్టంలేదు (కాస్త లాభం గూడా. ఈ కరువు రోజుల్లో ఒక మనిషి తిండి మిగుల్తుంది) అమ్మకి మాత్రం చాకిరి నెత్తిన బడుతుంది. తెల్లవారు జామున లేచి స్నానం చేసి మడి కట్టుకుని వంట మొదలు పెట్టాలంటే మా అమ్మ వల్ల కాదు. సూర్యుడు రాకుండా నిద్ర లేవనని మా అమ్మ వ్రతంట. (మా అమ్మకు వంటచేయడంరాదని నా అనుమానం.)

అమ్మమ్మ కాశీ వెళ్లి పోయేట్టు చేయమని నేను మాత్రం ఆ కాశీ విశ్వేశ్వరుడ్ని, అన్నపూర్ణమ్మ తల్లిని వేడుకుంటూంటాను

అయితే ఆవిడ కాశీలో ఇహలోక యాత్ర చాలించి, స్వర్గలోకం పోవాలని నా వుద్దేశ్యం కాదు. నరకం పోయినా నా కిష్టమే

మరలాంటప్పుడావిడ కాశీ పోతే నీకేం? పోక పోతే నీకేమని మీ రడగొచ్చు ఆవిడ ఇంట్లో లేకుండా పోవడమే నా క్కావల్సింది.

ఆవిడ నా పాలిట విలన్ అన్నా సరిపోదు. మా అమ్మా, నాన్నా పట్టించుకోని విషయాలన్నింటిలోనూ తగుదునమ్మా అనొచ్చి తల దూర్చుతుందీ ముసలిపుటం

ఆడ పిల్లలు సర్దాలన్నీ తీర్చుకొనేది ఎప్పుడు? పెళ్లికాకముందే గదా?

మా అమ్మమ్మ మూలంగా నాకే సర్దాలు తీరడం లేదు ఖర్మ.

మా ప్రక్కింట్లో ఇన్కమ్‌టాక్స్ ఆఫీసర్ గారమ్మాయి టెర్లిన్ షర్టూ, బెల్ బాటమ్ ప్యాంటూ కుట్టించుకుంది.

నాకూ అలాంటివి కావాలని మా అమ్మతో అన్నానో లేదో తెయ్యిమని ఇంతెత్తు ఎగిరింది మా అమ్మమ్మ.

"పది హేనేళ్ళొచ్చాక్కూడా పమిటల్లే కుండా ఎంటా వెధవ డ్రెస్సు, వెధవ్వేషాలు... సిగ్గుండాలి మొహాలకి. ఆ వేసుకునే వాళ్ళకి

సిగ్గు లేకపోతే కుట్టించినోళ్ళగ్గూడా లేదా? అవ్వ! మన ఆచారాలేంటి మనదేశ మేంటి, పదకొండో యేడు రాగానే పమిటలేసుకోవాలి గాని. 'ఛీ...కాలం మండి పోతుందే!...సేవ్ వాణీ! ఇక ఆ (ప్రక్కింటి వాళ్ళు ఫ్రాసెత్తా వంటే నీ కాళ్ళు విరగ్గొట్టి మూల కూర్చో బెడతా!"

ఆవిడ అంతటితో ఆపలేదు. ఇటు ఇంగ్లీషోళ్ళనీ, అటు ఆచారాలు పాటించనోళ్ళనీ శాపనార్థాలు పెడుతూనే వుంది.

ఒక రోజు ఇన్కమ్‌టాక్స్ ఆఫీసరు గారమ్మాయి నేనూ అరుబైట కూర్చుని కారెమ్స్ ఆడుకుంటుండగా వాళ్ళ అబ్బాయి వేణు తనూ ఆడతానని కూర్చున్నాడు

ఆ దృశం మా అమ్మమ్మచూసి గావుకేక వేసింది నాకు అలవాటుకాబట్టి సరిపోయింది గాని ఆ కేకవిని పిడుగు పడినంత భయపడి ఇంట్లోకి పారిపోయారు వాళ్ళిద్దరూను.

"అవ్వ! మగపిల్లల్తో ఆటలేంటీ సిగ్గు లేని దానా? ఎవరైనా చూస్తే కొంపలంటుకు పోవూ? చూసినోళ్ళు మా మొఖాల మీద వుమ్మెయ్యరూ! అసలు నిన్నని ఏం లాభం? నిన్ను బడికి పంపించిన మీ అమ్మననాలి గాని. అందుకే 'ఆడ పెత్తనం తంబల దొరతనం' అన్నారు. మన ఇంటా వంటా వుందా ఇలా బరితెగించడం. అసలు నీకు పెళ్ళియోగం వుందో లేదో?"అంటూ లంకించుకుంది.

ఇక స్కూలునుంచి ఒక్క పది నిమిషాలు ఆలస్యంగా వచ్చానా? వచ్చానన్నమాటే.

"ఎక్కడెక్కడ పెత్తనాలు చేసుకుంటూ వస్తోంది మహారాణి! రావమ్మా!... రా! లమ్మాయ్! నీ కూతురు చదివి ... చదివి అలిసిపోయి వచ్చిందేవ్! కాస్త ఫలహారం పెట్టి, కాఫీ ఇవ్వు..." అంటుంది.

అసలు నేను చదువుకోవడం మా అమ్మమ్మకు ఇష్టమేలేదు.

"పెద్దమనిషైనాక ఆడపిల్లలకి చదువు లెందుకే. ఎంతచదివినా పెళ్ళిచేసుకోక తప్పుతుందా? చదువు మాన్పించి వంటా అదీ నేర్పు ... ఒకటి రెండేళ్ళలో మంచిసంబంధం చూసి పెళ్ళిచేద్దాం." అంది మా అమ్మతో.

అందుకు మా అమ్మ "పదమూడేళ్ళకే పెళ్ళేమిటే అమ్మా! ఇప్పుడెవరూ అలా చెయ్యడం లేదు. పైగా గవర్నమెంటు రూలుంది గూడాను. చెయ్యగూడదని. చదువుకోనీ ... ఇప్పుడేం తొందర." అంది.

"ఆఁ ... రూలుందిలే రూలు ఆ రూళ్ళు మండిపోబట్టే పెళ్ళికాకుండానే ముసలమ్మలై పోతున్నారు ఆడపిల్లలు." అని గొణుక్కుంది అమ్మమ్మ.

ఎప్పుడు వీలుదొరికితే అప్పుడు నా చదువు మీద దండయాత్ర చేసేది. స్కూల్లో ఫంక్షన్ కయినా అమ్మ తోడువస్తేనే గతి. లేకపోతే పోనిచ్చేది కాదు.

నా తోటిపిల్లలు స్వతంత్ర భారతంలోని పౌరుల్లా సర్వ స్వాతంత్ర్యాలతోటీ సంచరిస్తూ వుండేవాళ్ళు. విడుదలైన రోజునే సినిమా చూడకపోతే షేమ్‌ఫీలయ్యి స్కూలుకు సైతం ఎగనాంపెట్టి వెళ్ళిపోయేవాళ్ళు. ఇక శత దినోత్సవాలకి సినిమాతారలొస్తే వాళ్ళు మకాంచేసిన బంగళా చుట్టూ పహరా ఇచ్చే వాళ్ళు. ఎప్పుడైనా సినిమా షూటింగ్ జరిగితే అన్నిరోజులూ స్కూలుముఖం చూసేవాళ్ళు కాదు. అంతేనా! నా క్లాస్‌మేట్సు వనజ, గిరిజ, కమల, విమల, జయశ్రీ, రాజశ్రీ వాళ్ళంతా మగపిల్లల్తో పోటీగా ఫాషన్స్ మార్చేసేవాళ్ళు. పారిస్‌నుంచి బొంబాయి. బొంబాయినుంచి మా స్కూలుకు వచ్చేసేవి ఫాషన్స్ వాళ్ళయితే రాత్రిళ్ళు లుంగీలే వాడతారట. లుంగా, వోణీలు వేసుకునే నన్ను

> **క్రీమ్ పకోడి**
>
> కావలసిన వస్తువులు : తోటకూర—5 కట్టలు, సెనగపిండి — అర కిలో, ఉల్లిపాయలు—300 గ్రాములు, అల్లం — చిన్న ముక్క, జీలకర్ర—ఒక చెంచా, పచ్చిమిర్చి— పది, ఉప్పు— తగినంత.
>
> **తయారుచేయు విధానము :** ముందుగా తోటకూరను కడిగి, శుభ్రం చేసి, సన్నగా, చక్కగా తరుగుకోవాలి. తరువాత ఉల్లిపాయలూ, అల్లమూ, పచ్చిమిర్చి, కూడా సన్నగా, చిన్న చిన్న ముక్కల్లా తరుగుకుని, వాటిని శుభ్రం చేసిన సెనగ పిండిలో వేసి, జీలకర్రా, తగినంత ఉప్పూ తరిగిన తోటకూర కూడా వేసి, కొద్ది కొద్దిగా, నీళ్ళుపోస్తూ, మెత్తగా, గట్టిగా, తడిపెట్టుకోవాలి. తర్వాత, దీనిని కాగుతున్న నూనెలో, చిన్న చిన్న పకోడీలలాగా, వేసి ఎర్రగా దోరగా వేయించుకోవాలి. ఈ 'క్రీమ్ పకోడీలు' చాలా రుచిగా వుంటాయి.
>
> —జి. రామలక్ష్మి

చూసి పల్లెటూరి మొద్దువనీ, బి సి నాటి అమ్మమ్మవనీ ఎగతాళి చేసేవాళ్ళు.

మా అమ్మమ్మ మూలంగా నాకు వాళ్ళతో ఎగతాళి చేయించుకునే ఖర్మ పట్టిందిగాని లేకపోతే నేనూ వాళ్ళతో సమానంగా వుండే దాన్ని గానా?

ఇక నాకు మా అమ్మమ్మ కాశీయాత్ర పోతే బాగుండును అనిపించడంలో న్యాయం లేదూ!

నాకిప్పుడు కోరికలేం లేవు. ఒకే ఒక కోరిక. అమ్మమ్మ కాశీ పోవాలి. ఆవిడ కాశీ పోవడం, ఇంగ్లీషువాళ్ళు ఇండియా వదిలి పోవడంతో సమానం నాకు.

ఈమధ్య మా పక్కింట్లో ఆఫీసరుగారి తల్లి శాంతమ్మగారు చిన్నకొడుకు దగ్గర్నుంచి పెద్దకొడుకు దగ్గర కొచ్చింది.

పేరుకు తగ్గట్టే ఆవిడ శాంతమూర్తి.

మధ్యాహ్నం పూట మా అమ్మమ్మ, శాంతమ్మగారు పిచ్చాపాటీ మాట్లాడుకునే వారు అయితే ఇద్దరు అభిప్రాయాలు ఒకటి కాదు. శాంతమ్మగారు పాతకాలపు మనిషే అయినా కొత్తకాలం గురించి పట్టించుకునేది కాదు. మా అమ్మమ్మ ఏదైనా అంటే "ఇద్దరూ పిల్ల కుంకలు ముచ్చట పడుతున్నారు." అనో "కాలం మారిపోయింది లెండి మన కాలం వేరు"అనేది.

శాంతమ్మగారికి పూలమొక్కలంటే చాలా ఇష్టం. నర్సరీ నుంచి రక, రకాల రంగుల గులాబీ మొక్కలు, ముద్దమందార, చామంతి కనకాంబరాలు, లిల్లీ, నందివర్ధనం మొక్కలు తెప్పించి నాటించింది. మల్లె, సన్నజాజి తీగలు పందిరికి పాకించింది. కుదుళ్ళు చేయించి ఎరువు వేయించింది.


నెల తిరిగిందో లేదో గులాబీలు మొగ్గలు తొడిగాయి. ముద్ద మందారాలు పసిపాపల బోసినోళ్ళలా ఎర్రగా విచ్చుకున్నాయి. లిల్లీ పువ్వులు, ఘుమ, ఘుమ సువాసనలు వెదజల్లాయి. నందివర్ధనం ఏపుగా పెరిగింది. మల్లె, సన్నజాజి పడగవిప్పుకున్న పాముల్లా పందిరి పైపైకి ఎగబాకాయి.

అదివరకు బోసిగా వున్న వాళ్ళ పెరడు చిన్న తోటగా మారిపోయి కన్నుల పండుగగా వుంది. శాంతమ్మగారు ఎక్కువగా ఆ తోట లోనే కన్పించేది. వాళ్ళ జవాన్‌తో పాదులు తీయిస్తూనో, నీళ్ళు పోయిస్తూనో వుండేది.

ముద్దమందారాలు రెండుకంటే ఎక్కువ

40 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్టు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు: కె అండ్ కో రిజిస్టర్డు ఆసుపత్రి
గొలిగూడ నయబస్ డిపో ఎదుట, బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12.
ఆఫీస్ ఫోన్: 42870, ఇంటిఫోన్: 38544

వాయిదాలపద్ధతిపై ట్రాన్సిస్టరు



3 బ్యాండ్ ఆల్ వరల్డ్, శక్తివంతమైన ట్రాన్సిస్టర్. వెలకు రు. 5 వంతున వాయిదాలపై పొందండి.
ప్రతి గ్రామం, పట్టణానికి పంపబడును. పూర్తి వివరములు, శాంపిల్సుకు నేడే వ్రాయండి.
Jeep Agencies (WAPM)
New Chanderwal, Delhi-7.

WHEN NATURE FAILS
H New Super eight మరింత ఎత్తు, పొడుగు కాగలరు (2నుండి 8అం. వరకు పూచీ)
For Super Heightness
మీరు పొడుగు పెరగ దలచుకుంటే ప్రపంచప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popular people. వెల: బుడ్డి 1 కి (20 Tabs) రు. 4-75. పోస్టేజి అదనం 3 Phails (60 Tabs) Rs. 11-25. Postage free.
SCIENCE HAS SOLVED THE PROBLEMS
STOP GREY HAIR పిన్నవారుగా అగుపించండి. మీరు పిన్నవారైనట్లే మీకుఅనిపిస్తుంది. (Feel) Unobtainable anywhere else in the world. సంవత్సరాలుగా జరిపిన పరిశోధనా ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లజుట్టును శాశ్వతంగా వేళ్ళనుంచి నల్లబడేట్లు చేస్తుంది. వెల: బుడ్డి 1 కి Rs. 4 only. పోస్టేజి అదనం. 3బుడ్లు Rs. 8 80 పోస్టేజి ఉచితం. తల తెల్లగాగాని, రంగువేసినట్లుగాని అగుపించదు. షరా: ఉత్తరాలుఇంగ్లీషులో వ్రాయండి.
M/S. VICTORIA COMMERCIAL COY,
A.M.W. (7/75) Flat Door No. 3883X,
Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)

# అమ్మమ్మ కాశీయాత్ర

విచ్చితే వాళ్ళమ్మాయి నాకూ ఒకటి యిచ్చేది. ఒక పువ్వుచాలు తలనిండా సరిపోయేది. ఇక ఆరోజు మాచెల్లాయి గొడవ, గొడవ చేసేది. దానిపోరు భరించలేక ఆ పువ్వు దానికే యిచ్చేసేదాన్ని.

మా అమ్మమ్మకు శాంతమ్మగారు తోట పెంచటం ఎందుకో ఈర్ష్య కలిగించింది. అసూయ ముందుపుట్టి, ఆడది తర్వాత పుట్టిందంటారు పెద్దలు. వాళ్ళకు వెయ్యేత్తి మొక్కాలి.

నేను వాళ్ల తోటని మెచ్చుకుంటే "ఆ ఏం ందిలేవే పెద్దతోట. మాకూ వుండేది దీని తాతలాటి తోట. అందులో గులాబులు ఇలా వుండేవా? ఒక్కొక్కటీ నాతలకాయంత వుండేది. మల్లెలూ, సన్న జాజులయితే వేలకువేలు పూసేవి. కొయ్యడానికి చేతులు నొప్పిపుట్టేవి." అనేది

మా చెల్లెలయితే "వాళ్ల దొడ్డిలో పూలు పూత్తనయ్యి మన దొడ్డిలో పూత్తలేదు" అనేది అమ్మమ్మతోనే.

అవిడ మండిపడి "పూత్తనయ్యిలే ... మహా" అని చెల్లిని కసురుకునేది.

అసలు సంగతేమిటంటే శాంతమ్మగారికి మా అమ్మమ్మకు ఎందుకో చెడింది. పూర్తిగా మాటల్లేవు.

ఎవరో హైదరాబాద్ నుంచి మంచి గులాబీ అంట్లు తెచ్చి ఆఫీసరుగారికి పంపించారు. వాళ్ల తోటలో చోటు లేకనో లేక పాపం ప్రక్కింటి వాళ్ళగదా రెండు మొక్కలు ఇద్దాం అనో శాంతమ్మగారు నన్ను పిలిచి "అమ్మాయి వాణీ! ఇవిగో ఈ రెండు అంట్లూ తీసుకెళ్ళి మీ దొడ్లో నాటుకో. ఒకటి బంగారు రంగు గులాబీ. ఒకటి పసుపు రంగుదీ..." అన్నది.

నేను ఎగిరి గంతేసి ఆ రెండు మొక్కలూ ఇంటికి తీసుకెళ్లేసరికి మా అమ్మమ్మ కాళికా అమ్మ వారిలా ఉగ్రరూపం ధరించి వుంది.

"ముందా మొక్కలు తీసుకెళ్లి శాంతమ్మ మొఖాన కొట్టు," అని హుకూం జారీ చేసింది.

"పోనీలే అమ్మా! ఇచ్చినవి ఎందుకు వద్దనాలి." అంది మా అమ్మ.

"ఇచ్చార్లేవే మహా. ఊరకే ఇచ్చారా! అవసలు పూలు పూస్తాయని నమ్మకంలేదు నాకు. ఏ నాసిరకమో? పనికిరాక మన మొఖాన కొట్టారు."

"ఏదో ఒకట్లే. పూల మొక్కేకదా, అమ్మాయి సర్దాపడుతోంది. నాటుకోనీ. పోవే! పో! బాగా త్రవ్వి కాస్త పేడ గుంటలో వేసి నాటు." అంది మా అమ్మ.

ఆ దెబ్బతో మా అమ్మమ్మ నోరు మూత పడింది. కాని గుడ్లెర్రజేసి నావంక చూచింది.

ఎల్లాగైతేనేం రెండు మొక్కలూ నాటి నీళ్లు పోశాను.

రోజూ ప్రొద్దునే లేచి వాటికి నీళ్ళు పొయ్యడం, పాదు తియ్యడం నా మొదటి కార్యక్రమం అయ్యింది. వారం గడిచేటప్పటికి చిగురుటాకులు వేసింది. పెంచిన ప్రేమ ఎలాంటిదో నాకప్పుడు తెలిసింది. ఆ మొక్కల కేసి ఎంత సేపయినా అలా చూస్తూవుంటే ఎందుకో కడుపు నిండినట్లు తృప్తిగా వుండేది. అమ్మ నీళ్లు తోడానని కేకలు వేసేవరకూ అక్కడే వుండేదాన్ని.

మరొక వారానికి రెండు మొక్కలూ మొగ్గలు తొడిగాయి. ఆ మొగ్గల్ని చూస్తుంటే నన్ను నేను మర్చిపోయేదాన్ని. ఏదో తన్మయత్వం నన్ను ఆవరించేది. ఎప్పుడెప్పుడు ఆ మొగ్గలు విచ్చుతాయా! అని క్షణ, క్షణం ఎదురు చూసేదాన్ని. క్లాసు రూములో కూర్చున్నప్పుడు కూడా ఈపాటికి సగం విచ్చి వుంటుందా అని వాటి గురించి ఆలోచించేదాన్ని.

ఇక రేపు ఆ మొగ్గలు విచ్చుతాయనగా ఆ రాత్రి బాగా వాన పడింది. ఇక వర్షా కాలం మొదలైందన్నమాట.

రోజూకంటే కొంచెం ఆలస్యంగా లేచాను ఆ రోజు. బాగా మబ్బు పట్టి వుంది. లేచిన కాసేపటికి గాని గులాబీలు విచ్చి వుంటాయని జ్ఞాపకం రాలేదు. పరుగున దొడ్లోకి వెళ్లాను.

ఆ దృశ్యం చూసి నా నవనాడులూ క్రుంగి పోయాయి. భూమి కదిలిపోయినట్లనిపించింది.

గులాబీ మొక్కలు వుండాల్సిన స్థానంలో రెండు గుంటలు మాత్రం వున్నాయి. సగం విచ్చిన మొగ్గలతో పసి పిల్లల శవాల్లా దూరంగా పడివున్నాయి మొక్కలు.

కోపంతో నా వళ్ళంతా కంపించి పోయింది. ఎవరా దారుణ కృత్యం చేసింది.

ఇంకెవరు? నా పాలిట యమురాలు

మా అమ్మమ్మే. నడుంకట్టి, గడ్డపలుగుతో దొడ్డంతా త్రవ్వుతూ కన్పించింది. నన్ను నిర్లక్ష్యంగా ఒకసారి చూసి తన పని తాను చేసుకుపోతోంది.

## అమ్మమ్మ కాశీయాత్ర

నాకు ఒళ్లు మండిపోయింది. ఆ పలుగు పెట్టి ఆవిడ బుర్రమీద రాంకీర్తన పాడిద్దా మనుకున్నాను,

ఆ పని చెయ్యలేక నా కోపమంతా ఏడుపుగా మారిపోయింది. ఏడ్చాను వయసు కూడా మర్చిపోయి. నా కళ్లలోంచి నీళ్లు కారిపోతున్నాయి. ఏడ్చి, ఏడ్చి నా కళ్లు ఎర్రగులాబీలుగా మారి వుంటాయి కూడా.

నా వెక్కిళ్లు విని మా అమ్మ వచ్చింది.

"చూశావే అమ్మా! నా మొక్కల్ని అమ్మమ్మ పీకిపారేసింది." అన్నాను ఏడుస్తూనే.

"ఏమిటె అమ్మా!" అంది మా అమ్మ వాళ్ల అమ్మతో.

"ఎందుకే ఆ పాడు మొక్కలు. పూలు పెట్టుకుంటే కడుపు నిండుతుందా? అందుకే పీకిపారేశాను. కూరగాయ మొక్కలు వేస్తున్నాలే..." అంది అమ్మమ్మ పెడసరంగా.

మా అమ్మ మాట్లాడలేదు. "పోనీ లేవే. పూలు కావాలంటే శాంతమ్మగారు ఇవ్వరూ!" అని నన్ను ఓదార్చింది.

అప్పట్నుంచి అమ్మమ్మకి నాకు అసలు పడ్డంలేదు. ఆవిడ మాటంటే లెక్కలేకుండా తిరగ సాగాను. నా కోపం తెలుసుకుని ఆవిడ కూడా రెచ్చకొట్టకుండా తగ్గి వూరుకుంది.

ఏ మాటకి ఆ మాటే చెప్పుకోవాలి. మా అమ్మ కూరగాయల తోట అద్భుతంగా పెంచింది. ఎరువు వేయించి పాదుల్లో వేయించింది. పొట్ల పాదులకి తీగలు వచ్చే సరికి పందిరి వేసింది. చిక్కుడు, సొర, బీర మొక్కల్ని దాని మీదికి ప్రాకించింది. బెండ మొక్కలు క్రొత్త పెళ్లి కూతుళ్లలా సిగ్గు సిగ్గుగా తలవాడుతూ వచ్చాయి. గోంగూర ఒత్తుగా నిండుగా మొలిచింది. టమాటో, వంగనారు, ఏపుగా పెరగసాగింది. తోటకూర మొలకల్ని పిచ్చికలు తినకుండా వలలు కూడా తోటలోనే మకాం పెట్టింది. ఇంకో నెలకి కూరగాయలు కొనే ఖర్చు తప్పిపోతుందిలే అని సంతోషించారు అమ్మా నాన్న.

ఆ తోట చూసుకుని అమ్మమ్మ గర్వంతో పొంగిపోయేది. "కష్టేఫలే అన్నారే పెద్దాళ్లు. అందం కోసం పూల మొక్కలు పెంచితే ఏమొస్తుందే నా మొఖం. తల్లో పెట్టుకుంటే తెల్లారికి వాడిపోయి వుంటాయ్. కూరలు పెంచితే కడుపు నిండుతుంది నాలుగు డబ్బులు మిగుల్తాయి ..." అని శాంతమ్మగార్ని దెప్పుతూ వుండేది.

అటు శాంతమ్మగారి పూలతోట, ఇటు

ఖరీదైన షాంపూలు మీరు వాడుతున్న ప్రతిసారీ
మీ డబ్బు నీళ్ళపాలే—అందుకే తలంటుకొనేందుకు వాడండి.
స్వస్తిక్
షికాకాయ్
షాంపూ సబ్బు
ద్రవపదార్థపు షాంపూలలోగల
అన్ని లక్షణాలు ఉన్నా
ఖరీదు మాత్రం తక్కువే!




స్వస్తిక్ షికాకాయ్ షాంపూ సబ్బులో
భారత స్త్రీల అందమైన జుట్టుకు పారంపర్యమైన
రహస్యం షికాకాయ్ ఉంది.

## ధర్మపథం ✶ కలిపాపాలు పోయేదెట్లు? ✶ టులుసు వేంకటరమణయ్య

"కలి" అనగానే కలియుగమే వెంటనే స్ఫురణకు వస్తుంది. కాని, కలి శబ్దానికి జగడము, యుద్ధము అనే అర్థాలుకూడా ఉన్నవి. ఈ కలికాలంలో జగడాలూ, యుద్ధాలూ అధికంగా ఉన్నందున, యుగానికి కూడా ఆ పేరు వచ్చినదేమో!

అధర్మం ఎక్కువ కావడం వల్లనే కలహాలూ, యుద్ధాలూ సంభవిస్తున్నవని అందరూ అంటారు. కృతయుగంలో నాలుగు పాదాలు ధర్మం ఉండినదనీ, త్రేతాయుగంలో ధర్మం మూడు పాదాలు, అధర్మం ఒక పాదం ఉండినదనీ, ద్వాపరయుగంలో ధర్మాధర్మాలు చెరిసగం ఉండినవనీ, కలియుగంలో ధర్మం ఒక్కపాదం, అధర్మం మూడుపాదాలు ఉన్నదనీ గ్రంథాలవల్ల తెలుస్తున్నది. అధర్మం అధికంగా ఉన్నందువల్ల పాపాలు వృద్ధిపొంది, జనులు మిక్కిలి బాధపడవలసి వస్తున్నది.

ఈ పాపాలను నశింపజేస్తే జనులు సుఖపడగలరు. అన్యాయాలవల్ల పాపం పెరుగుతుంది. వాటిని నశింపజేయడ మెలాగ? హితబోధవల్ల పనులు జరగడం సాధ్యంకాదని అందరికీ తెలుసు.

కలియుగంలో పాపాలు పోగొట్టుకోవడానికి ఒకే ఒక మార్గం ఉన్నది. అది హరినామ సంకీర్తనం!

ఈ విషయాన్ని గురించిన శ్లోకం ఒకటి ఉన్నది —

"శమాయాలం జలం వహ్నేః
తమసో భాస్కరోదయః,
శాంత్యై కలౌ హ్యఘౌఘస్య
నామసంకీర్తనం హరేః."

కొంపలు అంటుకుని అగ్ని నలువైపులా వ్యాపించినప్పుడు ఆ మంటలను చల్లార్చడానికి నీరు ఉంటే చాలును. ఆ విధంగానే గాఢంగా కమ్ముకున్న చీకట్లు నశించడానికి సూర్యోదయమయితే చాలును...అట్లే కలియుగంలో పాపసమూహాలన్నీ పటాపంచలు కావాలంటే భగవన్నామమును సంకీర్తన చెయ్యవలసి ఉంటుంది. దానివల్ల ఆ పాపాలు తప్పక నశిస్తాయి. అంతకంటే మరొక మార్గం లేదు. హరినామ సంకీర్తనకంటె, మనం చెయ్యగలిగినదీ లేదు ... అని దీని భావం.

ఈ యుగంలోని మానవులు వెనుకటి యుగాలవారికన్న దుర్బలులై ఉండడంవల్ల అట్టివారి సౌకర్యార్థం వారి వారి పాపాలు పోగొట్టుకొనడానికి సులభోపాయమైన ఈ నామ సంకీర్తన ఏర్పడినట్లు మనం గ్రహించవలసి ఉన్నది.

## అమ్మమ్మ కాశీయాత్ర

మా అమ్మమ్మ కూరగాయల తోటా, పోటా పోటీలమీద పెరుగుతున్నాయి.

ఒకరోజు ఉదయం నే నింకా కళ్లు విప్పలేదు. మా అమ్మమ్మ కేకలు విని ఫులిక్కిపడి లేచాను.

ఏం జరిగిందోనని అమ్మా, నాన్న తోటలోకి పరుగెత్తారు. నేనూ వెళ్లాను.

ఏముంది? ఎలుకలు తోటమీద దండయాత్ర చేసిన చిహ్నాలు కనిపించాయి. బెండ మొక్కలు సగంవరకూ పీకిపారేశాయి. పొట్ల పాదుల్ని మొదళ్లలోనే కత్తిరించేశాయి వంగ, టమోటా నారు చిందర వందరగా వుంది.

అమ్మమ్మ ఏడుపు మొఖం పెట్టివుంది. నాకు మాత్రం భలే సంతోషం వేసింది. ఎగిరి గంతులు వేద్దామనుకున్నాను. కాని ఆ కోపంలో నావీపు చీరేస్తుందో ఏమోనని మౌనం వహించాను.

ఆ సాయంకాలం అనుకుంటాను. అమ్మమ్మ కాస్త కుదుట పడ్డాక "పూలు పూసే నాగులాటీ మొక్కల్ని పీకేసిందే! ఇప్పుడు తను పెంచిన కూర మొక్కల్ని పీకమని దేవుడే ఎలకల్ని పంపించాడు. దేవుడు లేడూ?" అన్నాను మా అమ్మతో. ఈ మాటలు మా అమ్మమ్మకి వినబడాలని నా వుద్దేశ్యం. విన్నది కూడాను.

అమ్మ నవ్వుకుని "ష్!... వూరికే వాగకు..." అని నన్ను మందలించింది.

నా మాటలు విని అమ్మమ్మ వూరుకుందంటే, ఏదో తీవ్రాలోచనలో వుందన్నమాటే. మా అమ్మమ్మ బుర్రను వుపయోగించాలేగాని పాదరసంలా పన్జేస్తుంది. సందేహం లేదు.

ఆరాత్రి అమ్మమ్మ లాంతరు వెలిగించుకొని దొడ్లో ఏదో చేస్తోంది. మా అమ్మను అడిగాను.

"ఎలకల మందు తెచ్చి అన్నంలో కలిపి పెడుతోంది. ఎలకలు తిని చచ్చి వూరుకుంటాయి" అన్నది అమ్మ.

"మరి అవి దొడ్లోతిని, ఇంట్లోవచ్చి ఏకలుగులోనో చస్తే పాడు వాసన కాదుటే!" అన్నాను.

"భరించక తప్పదు..." అంది అమ్మ నవ్వుతూ.

నాకు వికారం వేసింది. అవి ఇంట్లోచస్తే ఆవాసన భరించటం ఎలా? అన్నం ఎలా సహిస్తుంది? ఎలా చదువుకోవాలి? అని దిగులుతోనే నిద్రపోయాను.

నేను నిద్రలేచేసరికి వరండాలో అమ్మమ్మ శోకమూర్తిలా కన్పించింది. మాటా పలుకూ లేదు. జ్వరం గనుక వచ్చిందో ఏమో పాపం అనుకున్నాను.

అమ్మనడిగితే తోటలోకివెళ్ళి చూడమంది ముసి. ముసి నవ్వులు నవ్వుకుంటూ.

"ఏం జరిగిందబ్బా!" తోటలోకి వెళ్లాను. అక్కడొక తెల్లపిల్లి చచ్చిపడి వుంది.

పిల్లిని చంపిన పాపం ఎలాంటిదో మీకెవరికీ తెలియంది కాదు.

మహారాజులయితే బంగారు పిల్లిని చేయించి సత్‌బ్రాహ్మణోత్తమునికి దానం చేస్తారు.

బంగారు పిల్లిని చేయించే తాహతు లేని వాళ్ళు వెండిపిల్లిని చేయించవచ్చు

అమ్మమ్మ వెండిపిల్లిని చేయించాలని పట్టు బట్టింది.

మా నాన్న 'అంతా చాదస్తం' పొమ్మన్నాడు.

అంతేకాదు పైసా ఇవ్వనని ఖండితంగా చెప్పేశాడు.

నేనేమో మట్టిపిల్లిని దానం చెయ్యమన్నాను.

అమ్మమ్మకి మా అందరి మీద కోపం వచ్చేసింది.

అవధానికి అర్జంటుగా కబురుచేసి వెయ్యి రూపాయిలూ వసూలు చేసుకుంది.

వెండి పిల్లిని చేయించి శివాలయం పూజరిని పిలిపించి శాస్త్రయుక్తంగా దానం చేసింది.

అప్పట్నుంచి మా అమ్మమ్మ కాశీయాత్ర పథకం పూర్తిగా ఉపసంహరించుకుంది.

నా కోరిక తీరని కోరికే అయిపోయింది.